విశాలాంధ్ర

కథానిక:

డబుల్ జీరో

శ్రీ యం. వి. రమణమూర్తి

రామారావు సిగరెట్టు కాల్చడానికి వాళ్ళ ఇంట్లో లైసెన్సు ఇవ్వకపోయినా రహస్యంగా మరుగుదొడ్డిలోనో, పీపాలు అప్పివేసిన తరువాత సినిమా హాలు లోనో, తన సిగరెట్టు అలవాటున్న మరే స్నేహితుడు ఇంట్లోనో, నాలుగు దమ్ములు పూర్తిపారవెయ్యడం అబ్బా కటి వుంది. అతడు రాజమండ్రి రావడం ఒంటరిగా తిరగడం, అతని దమ్ము అభివృద్ధికి అవకాశం ఎక్కువైపోయింది. ఈ పదిరోజులబట్టి సిగరెట్టే ప్రాణ మిత్రుడు.

అవసరాన్ని బట్టి ఎక్కడ బడితే అక్కడ సిగరెట్ దుఖాణదారుడ్ని పలకరించవలసి వచ్చేది. లాడ్జిలో వుండగా ధూమం అవసరంవస్తే మరు పూలోవున్న కిళ్లీకొట్టు దగ్గరకు గాని వెళ్ళి వచ్చేది. కాని ఆశ్చర్యం! ఎప్పుడు ఏ సిగరెట్ అడిగినా 'హి, హి, హి' అని పళ్ళికిలించి 'లేవండి' అంటాడు సాహుకారు. మరి-సాకు అయిపోతే బేరాలు పోకుండా ముందే తెప్పించుకోవాలన్న సంగతి తెలీదు అతనికి. కాని సరిగ్గా అతను వెళ్ళినప్పుడే అయిపోతాయా! అన్నిరకాలు ఒక్కసారే అయిపోతాయా! కాని ఇవ్వాళ ఇంకో వ్యాపారం అతడు వెళ్ళేసరికి ఆ సాహుకారు చేతిలో ఏదో వుంది. 'ఏమోయి! సిజర్సు వున్నాయా?' అనేటప్పటికి కళ్లూ అతని రెండు చేతులు అతనిముందు పేర్చబడ్డ పేకెట్ పెట్టెలకి వెళ్ళి వస్తాయి. వెకిలి నవ్వు, లేని నవ్వు తెచ్చుకొని చేతులు విరుచుకుంటూ, నలుపుకొంటూ ఓవర్ ప్లే ముదలు పెడతాడు. అసలు అతను రామారావుని చూచి బెదరవలసిన కారణం ఏమిటి? అతనేమన్నా పోలీసు అధికారా? మునిసిపాలిటీ మనిషా? ఈ సీను రోజూ జరుగుతున్నా రాముం అర్థం అంత పట్టించుకోలేదు. ఇవ్వాళ తేరిపార చూచాడు. 'పోనీ సోడా వుందా?' అడిగాడు రామారావు. 'హాc హాc హా! అయిపోయాయండి.'

'పోనీ కిళ్లీ అడిగితే దానికి ఆకులు లేవంటావేమిటి?' 'చిత్తం! చిత్తం!' 'కొట్టుమూసి వెయ్యడానికేం పుచ్చుకుంటావు? సోడాలమ్మవ్, సిగరెట్లు అమ్మవ్, కిళ్లీలమ్మవ్ ఇక కిళ్ళీ కొట్టు మిటోయ్ పైగా పేరుమాత్రం ఎంచి ఎంచిపెట్టావ్ 'ఆంధ్రశ్రీ పాన్ షాప్' పేరుకు తగ్గట్టు ఖాళీ డబ్బాలతోను, రంగు రంగుల సీసాలతోను అలంకరణ. శభాష్!'

"హిcహిcహిc చిత్తం! చిత్తం! తమ దయవుంటే అంతేచాలండి"

సాహుకారు చేతులు మళ్ళీ క్రిందకు జార్చాయి.

ఆకొట్టు ఒక పెద్ద అరుగు మీద చెక్కల కార్పుతో తయారుచేయబడింది కొట్టుకూ ఆ అరుగు మీద ఇంకా ఒక మనిషి కూర్చోవడానికి తగిన జాగా వదలి వేయబడింది. మెల్లిగా అతనికి తెలియకుండా ఆ అరుగు ఎక్కాడు. సాహుకారు వెను తిరిగి కూర్చోవడం వల్లఅతని పనిలో అతను నిమగ్నుడై వున్నాడు. ఒకవేళ రామారావు వైపుకి చూచినా, మామూలుగా చూసినా సాహుకారుకి కనిపించడు. ప్రత్యేకంగా వంగిచూస్తేనే కాని.

సాహుకారు చేతిలో నాలుగంగుళాలు వెడల్పుగల ఒక పొడుగాటి కాగితం చుట్టవుంది. దానిమీద ఎర్ర సిరాతో గళ్లు, ఆ గళ్ళలో నల్లసిరాతో అంకెలు. ఒకసాహేబు 'సలాంగురూజీ! ఇవ్వాళ హేమిటండీ మీరు?' అంటూ కిళ్లీకొట్టు దగ్గరకు వచ్చాడు. 'సీదేమిటేటి' అన్నాడు సాహుకారు. 'రెండేళ్లు' 'దశ మని అంకెలు' 'ముందిరెండుగుళ్లు' డబ్లుజీరో ఆ! మీన్నే కాదు అండి హోcచ్చింది" "మాదవయ్యా సాహేబు మంచి ఫకడ్‌బందీగా వుంది థీరీ" అని చేతిలో చుట్టవిప్పి చూపిస్తూ 'వన్ అప్-టూ అప్-టూఅప్, అంతెత ఇవ్వాళ త్రీ అప్ - త్రీ అప్. డబ్లింగ్ ప్లేక్ క్లోజింగ్ సెవెన్‌మీద త్రీ అప్ జీరో. అంటే డబుల్ జీరో" అన్నాడు సాహుకారు. 'భాబుజీ! రూటర్‌గాడు మారాడండి. కొత్తోడు దొంగముండా కొడుకు తిన్నగారాడు. త్రీ డవున్ - త్రీ డవున్ కొట్టేస్తే. డబుల్ ఫోర్ అయి పూరుకుంటుంది. ఇలా పది నిమిషాలు వాళ్లిద్దరూ గింజుకు తిన్నారు పోయారు. రామారావుకి ఆశ్చర్యం వేసింది. ఒకడికి పొట్టచీలిస్తే అక్షరం ముక్క వున్నట్టు తోచదు. వాళ్ళు మాట్లాడుకొనేది ముక్కలన్నీ ఇంగ్లీషులోనే

ఒక అబ్బాయి చేత్తో పుస్తకాలు పట్టుకొని దారిని పోతున్నాడు. సాహేబు 'ఏమండోయ్! కాపుగారూ! మాటండి! క్యాశ్ తొందర' సాయంత్రం వచ్చేయండి. మీ బట్టలన్నీ కుట్టేశాను' ఆ కుర్రవాడు సరే నని పోబోతుంటే 'మాట అండీ! అంటూ సాహెబు ఆ కొట్లోవున్న మెయిలు పేపరు తీసి ఆ కుర్రాడి కిచ్చి అందులో ఆఖరు పేజీలో సీరియల్‌గా ప్రచురించబడే "కర్లీవీ" బొమ్మల క్రింద ఇంగ్లీషు కథ చదివి అర్థం చెప్పమన్నాడు. మొదటిబొమ్మ క్రింద, తిప్పిపోయినఆడపందికోసం వెతుక్కుంటూ అర్ధరాత్రి అడవిలోనుంచి సముద్రపుటొడ్డు చేరతాడు మగపందిగాడు' అని చదివాడు. సాహుకారు హుషారెక్కి 'ఆc! చూసావా! తప్పిపోయిందంటే సున్న. అర్ధరాత్రి అంటే సున్న, అడివిఅంటే సున్న సముద్రం అంటే సున్న, ప్రతిమాటాను సున్నే' అని వ్యాఖ్యానం చెప్పాడు. రెండవకాలం అర్థం 'అలావెదకడంలో నీరసం ఎక్కువై ఆకలితో కళ్లుమూసుకొని ఆ కారుచీకట్లో, ఆ సముద్రపు ఒడ్డున కదలకుండా నిద్రపోతుంటాడు. అంతలో ఒక పెద్ద కెరటం వచ్చి సముద్రంలోనికి లాక్కుపోతుంది పందిగాడిని' అని చెప్పాడు ఆకుర్రవాడు 'ఏకే బకే'! గుద్దింది గుద్దింది. ఓ రూగాలీ చూసావా సాహేబు! నీరసం అంటే సున్న, ఆకలి అంటె సున్న కళ్ళు మూసుకోవడం అంటె సున్న కారుచీకటి అంటే సున్న. కెరటం లాక్కుపోవడం అంటే సున్న. మొత్తం రెండు సున్నలే' అని సాహుకారు వ్యాఖ్యానం. 'ప్రొద్దున్న కు మనపని సున్నే మొ' అని సాహెబు సందేహం. -'పేపరంతా ఏడుపుగానే వుంది. రెండేళ్లు ఎందుకు రాకూడదంటావంటాడు. ఇలా రేసు కుక్కల్లా వాళ్లిద్దరు కొట్లాడుకుంటుంటే మధ్య మరో బ్రహ్మంగారు 'ఓయ్ ఏటే గందరగోళం. తీసుకోండి నే చెప్తాను మరి. అది గుద్దిందంటే మళ్లీ రేపు ఇంకొకటి చెప్తాను. ఈ వచ్చిన డబ్బంతా దానిమీద తగలేసెయ్యండి దెబ్బతో రాజుని తాతఅనాలి' అంటూ మెయిలు పేపరు, భూతద్దం పుచ్చుకొని రామారావు వున్న అరుగు మీదకు జేంచేసాడు. రామారావు ఇంకా వెనక్కి గోడవద్దకు జరిగాడు. భూతద్దం పేపరు మీదే పెట్టాడు. మెల్లిగా పైకితెచ్చి కంటికే పెట్టేసుకున్నాడు. మోకాళ్ళ మీద కూర్చున్నాడు. ఒక కాలుముందుకి ఒక కాలు వెనక్కి వేసాడు. పెళ్ళికూతురులా కూర్చొని బొమ్మ తొడమీద పెట్టుకున్నాడు. రకరకాల సినిమా పోజులిచ్చేసాడు. నానాఅవస్థలూ పడ్డాడు. కేరింతాలు కొట్టాడు. ఒకటి గన్‌షాట్ రెండుగన్‌షాట్ అంటూ సున్న మొదలుకొని తొమ్మిది వరకు అంకెలన్నిటిని చెప్పాడు. చివరకు చప్పబడ్డాడు. ఇంగ్లీషు బొంబాయిపేపరులోని పాప్‌స్టడీ మొదలు పెట్టాడు. అదీ నచ్చలేదు. అక్కడవున్న ఆంధ్రపత్రికలోని సబ్బుల అడ్వర్‌టైజ్‌మెంటు బొమ్మలు, మందుల అడ్వర్‌టైజ్‌మెంటు బొమ్మలు, బిన్నీ కంపెనీ వారి బొమ్మలు, సిజర్ సిగరెట్సు వారి బొమ్మలు, చివరకు టెనిసింగ్ ఎగరేస్తు ఎక్కుతున్న బొమ్మలు, ఎలిజబెత్ రాణి పట్టాభిషేకం బొమ్మలు అన్నీ వెదికాసాడు అంకెల కోసం భూత అద్దంతో. 'థ! ఛ! పెధవ అంకెలు విశ్వనాథం! ఇవ్వాళ చప్పగా వుందోయ్' సాహుకారు విశ్వనాథం 'అయితే డబుల్ జీరో తప్పకుండా వచ్చి తీరాలి. వచ్చితీరాలి.'

చివరకు బ్రహ్మంగారు, సాహెబు ఇద్దరూ సాహుకారుకి వాళ్ళకు తోచిన అంకెలు చెప్పారు. విశ్వనాథం చెవిలో పెన్సిలుతీసి, నెత్తిమీద టోపీలోవున్న ఓట్లుల పుస్తకం తీసి దానిమీద రెంకేసి అంకెలు ఎదురుగా ఒక్కొక్క చేవ చొప్పున వ్రాసాడు. చెరో రూపాయి సమర్పించి మళ్ళీ సాయంత్రం వస్తామని రసీదు తీసుకొని పోయారు.

ఇంతలో ఇంకో ఆసామీ వచ్చి 'డబ్లుజీరో మీద పది రూపాయిలు తింటావా?' అన్నాడు. 'నీకు ధైర్యం వుంటే నువ్వుతీరు లేకపోతే మరోపెద్ద వాడి కెవడికైనా పారేస్తాను.'

"బాబూ! ఇవ్వాళ నన్ను ఒదిలెయ్యి. ఇవ్వాళ రెండు గుళ్ళూ లేవాకు భయంగా వుంది."

'బ్రాకెట్లు ఆట' అని వినడమే కాని ఆడుతుండగా రామారావెప్పుడూ చూడలేదు. ఎంతోమంది యీ ఆటల వల్ల వున్నదంతా పోగొట్టుకొని గోదావరి బ్రిడ్జి మీదనుంచి గోదావరిలోనికి పుటికేసాగని, క్రైలుకింద బుర్రపెట్టాని అనేక కథలు చెప్పుకోవడం కద్దు. 'ఇవాయీ విశ్వనాథం న్యాయం!'

అక్కడ అలా అరగంట వుండిపోయాడు. సుమారు ఒక పాతిక మందిదాకా ఏవేవో అంకెలు వ్రాయించుకొని పోయారు. ఇది ఫలానా ఆట అని తెలిసినప్పటినుంచి అతడు అట్టుపుడికి పోయినట్టు వుడికిపోతున్నాడు. కాని రూపాయికి ఎనభై రూపాయిలు. క్రోధం వెనకనుంచి ఆశ తొంగి చూస్తోంది. పోతే రూపాయి. వస్తే ఎనభై రూపాయిలు. కాని ఏ ధైర్యాన్ని పట్టి వేయడం. అతడు సాహసించలేకపోయాడు. అక్కడనుంచి జారుకున్నాడు.

బ్రాకెట్ ఆటగురించి రాంతరాతకు ఆవేళ భోగట్టా చేసాడు. ఏవో రెండంకెల మీద డబ్బు కట్టాలని. అమెరికా ప్రత్తి బజారు సాయంత్రం మొదటి అంకె, నడిరాత్రి రెండవఅంకె టెలిఫోనులో తెలియజేయబడతాయని, మొదటి అంకె ఓపెనింగ్, రెండవ అంకె క్లోజింగ్ అంటారని, రెండంకెలను కలిపి బ్రాకెట్ అంటారని, మనము చెప్పిన అంకెలవస్తే ఎనభై రెట్లు యిస్తారని ఓపెనింగ్ క్లోజింగ్ లమీద విడివిడిగా కూడా డబ్బు కట్టవచ్చని వస్తే ఎనిమిది రెట్లే ఇస్తారని విశ్వనాథం చూస్తూ వుండే కాగితం చుట్టని "చార్ట్" అంటారని, దానిలో ఏవారం వచ్చిన బ్రాకెట్ ఒక దాని క్రింద ఒకటి వుంటూ వారం ప్రక్కవారం వుంటాయని - బోయే బ్రాకెట్టు ఇది గాక వచ్చిన అంకె గా బట్టి, వాటి తేడాను పట్టి, నిర్ణయిస్తారని, కేవలం వూహామాత్రమే. ఇది గణిత పద్ధతి దీనినే థీరీ అంటారు. రెండవది 'కర్లీవీ' వగైరా సీరియల్ కథల బొమ్మల యొక్క అర్థాన్ని బట్టి వూహిస్తారు. మూడవది ఆ బొమ్మలలోని అంకెలను భూతద్దంతో వూరించి నిర్ధారణ చేస్తాడు. రామారావు తెలుసుకున్న బ్రాకెట్ల ఆట సంగతి యిది: ఒకలాటరీ! ఒకజూదం!

ఇక యీ డబ్బు పుచ్చుకొని, వేసిన అంకెలువస్తే ఎనభై రెట్లు ఇచ్చే దెవరు? అది ఒక వ్యక్తికాని, కొంతమంది కలిసిన ఒక కంపెనీ కాని! అనేక జంటల అంకెల మీద (బ్రాకెట్లు) డబ్బు పుచ్చుకుంటారు. రోజుకు ఒక జంటే కదా వచ్చేది. ఆ జంట వస్తే దాని మీద జూదగాళ్ళ వద్ద ఎంత డబ్బు తీసుకొంటే అంతకు ఎనభై రెట్లు ఇవ్వవలసింతే; మిగిలిన జంటలమీద పుచ్చుకున్న డబ్బు వారికే వుండి పోతుంది.

రోజూ పల్లముందు అలవాటుకుపుట్టి సాయంత్రం అయ్యేసరికి బ్రాకెట్ పేరు చెప్పి ఋణమో పణమో సమర్పించక పోతే జూదగాళ్ళకు నిద్రపట్టదు. ఈ జబ్బు బస్తీలలో ప్లేగు, కలరాకంటె జోరుగా ప్రాకిపోతోంది. దీనిలో ఎంతమంది నాశనం అయిపోతున్నారో, ఎన్ని కుటుంబాలు కూలిపోతున్నారో అంతుపొంతూ లేకుండా వుంది. మరి మన ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నట్లు కనబడదే. అతి భయంకరమైన బ్రాకెట్లు అనే యీ జూదాన్నెందుకు అరికట్టలేకపోతున్నారో! -ని. అయినా యీ ఆట గురించి ఇంకా వివరాలు తెలుసుకోవాలని, 'సాహుకారు డబుల్ జీరో రేపు వస్తుందా? రాదా?' అని అతని ఆతృత హెచ్చింది.

అతడు స్కూల్లో క్రొత్తగా చేరి వుండటం మూలాన్ని అతనికే ఏమీ అట్టే తోచడం లేదు. సాయంత్రం ఆ కొట్టుకద్దే కూర్చొని వచ్చే పోయేవారి సంగతులు పరకాయిస్తున్నాడు.

ఒక ఆసామీ కోటు తొడుక్కొని పంచి కట్టుకొని వస్తున్నాడు. వెనుక మరొకరు కేకలే వేస్తూ, చప్పట్లు చరుస్తూ వచ్చి ముందు వచ్చేవాని చెవిలో ఏదో చెప్పుతున్నాడు. కోటు ఆసామీ అటు ఇటు చూచి, కాలు జోడులోనుంచి తీసి, దాంట్లో నుంచి ఒక చిన్న పుస్తకం తీసి దాని మీద అంకెలు వేసి రసీదు రెండోవాడికిచ్చాడు. ఆ ఆసామీయే విశ్వనాథానికి, తన చేతిలో పుస్తకం చూపించి, మొత్తం డబ్బులెక్క పెట్టి, రూపాయికి బేడ చొప్పున తన కమీషను తీసుకొని మిగిలింది ఇచ్చివేసాడు. సరి! సరి! ఈ వ్యాపారంలోనూ బ్రోకర్లున్నారూ ఆశ్చర్యం! అతని నాలిక మీద, అరచేతిమీద, వేలిగోళ్ళ మీద చివరకు అరికాలిమీద అంకెలే!

కేవలం యీ జబ్బు మగవాళ్ళల్లోనే వుందనుకున్నాడు రామారావు. కాని చిన్న పిల్లలు కొంతమంది చీటీలు తెచ్చి, వాళ్ళని పంపిన ఆడవాళ్ళ పేర్లు చెప్పేవారు; సరే! రాత్రి 9 గంటలకు ఓపెనింగ్ వస్తుందని తెలిసి, భోజనం చేసి రామారావు అక్కడ కాసేడు. ఓపెనింగ్ సున్న అన్నారు. అది వీడి తస్సాదియ్యా! వీడెవడో చేనాంతకుడు లాగున్నాడే విశ్వనాథం! ఓపెనింగ్‌ను బట్టి క్లోజింగ్ వూహించి మళ్లీ మూడుజంటలు ఆటగాళ్లు ఆడారు. అక్కడ తెలిసింది రామారావుకి విశ్వనాథం దిట్టమయిన వాడనీ, అతడు బ్రాకెట్లు పట్టడమే కాకుండా ఆడతాడు కూడా అని, దానికలా ఆర్జించాడని, అతడొకసారి డబుల్ జీరో బ్రాకెట్ మీదే గడించాడని, ఆ కిళ్లీకొట్టువున్న పాత మేడతో పాటు ఆవూరు నాలుగు మేడలు కొని వేశాడని, అప్పటినుంచివాడికి బ్రాకెట్ మేడల పేరని! 'ఆహా ఈ ఆటలో విశ్వనాథం ఇంత ఘటికుడా!' ఒకసున్నరా నే వచ్చేసింది. ప్రొద్దున్న కు రెండ వదికూడా వచ్చేస్తుంది. ఒకరూపాయి మందికాదని పారేస్తే ఎనభై వచ్చి వుండేవి కదా! ఇప్పుడైనా క్లోజింగ్ ఒక రూపాయి వేద్దామనుకున్నాడు. కాని అతనికి ధైర్యం చాలలేదు. అంటే కేవలం డబ్బు గురించి కాదు. బిడియపడ్డాడు. ఈ రోగం స్టూడెంట్సులోకి కూడా ప్రాకిందా!' అని, అనిపోతారేమోనని అనుమానం. తీరా ఆడితే రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం తప్పదన్నట్టు రాకపోతే మళ్లీ మనసు చివుక్కుమంటుంది.

ఆ మర్నాడు రామారావు ఆతృత కొద్ది మొహం కడుక్కోకుండా విశ్వనాథం ఇంటికి వెళ్లాడు. కొట్టువున్న ఇంటిలోనే అతని కాపురం. అతనికి ధైర్యమే రెండవ సున్న కూడా వచ్చేస్తుందని. గాబోయే సున్న మొదటి సున్నని పంపించిందని అతని నమ్మకం. ఈ లెక్కని రామారావుకి విశ్వనాథం స్నేహం అత్యవసరం.

రాత్రి తెల్లవార్లూ నిద్రలేదు. ఆ పట్టిన కాన్సేపు డబల్ జీరోమీద వచ్చిన రూపాయిలు లెక్కపెట్టి పుచ్చుకోలేక వస్తున్నాడు. ఎక్కడ పడితే అక్కడే ఆశోక స్థంభంముద్ర నోట్లు అన్నీ పెద్ద కాగితాలకట్టలే కళ్ళ నలుపుకొని చూస్తే చిందరవందరగావున్న పుస్తకాల కట్టలు.

'హల్లో! విశ్వనాథంగారు! కంగ్రాచ్యులేషన్సు' అనే రామారావు మాటలకి విశ్వనాథం తెల్లబోయి చూస్తున్నాడు. 'అదేనండి డబల్ జీరో!' 'ఆc ఆc ఆc' అంటూ పొంగిపోతున్నాడు ఆ మొహంలో ఒకటే నవ్వు. ఒకటే సంతోషం. ఆ నవ్వులోంచే నాలుగు మాటలు జారాయి 'మీకెలా తెలుసు?' 'నాకు తెలీపోవడమేమిటి?' ఉప్పొంగిపోతూ విశ్వనాథం 'ఆc ఆc' అయితే ఇంగులో మీకు ప్రవేశముందన్నమాటే!' లేదంటే ఫొండమేమి చెడిపోతుందేమో!'నని ఏదో మీ దయ వల్ల అదపా దడపా ఆడుతుంటానుగాని థీరీ ఏమీ తెలియదు. ఏమాత్రంకొట్టారు. 'ఆc! ఏమి కొట్టడమండి. ఎనభై రూపాయిలే. గండా కట్టేదా మనుకున్నాను కాని సమయానికి చేతిలో డబ్బులేకపోయింది' 'అరే నన్నడగలేకపోయారా' 'మీ దయగల్ల 'కోటి' అంటే కోటి రూపాయిలు అవ్వైనా పుడుతుందండి నాకు. కాని అప్పు చేసి ఆడ్డం నాకిష్టం లేదండి' 'పోనీ లెక్కదరు ఎక్కడికక్కడికే ఒకనాలుగువేలు...' 'అదే మన్నమాట లక్ష రూపాయలు కట్టినా దిగి తీరవలసిందే అలాంటి థీరీ. కాని సున్నలు, అయిదులు తరుచు వస్తూంటాయని రెండు సున్నలకి రెండు అయిదులకు 70 రెట్లేనండి' అని వివరించాడు.

ఆ రోజునుంచి రామారావుకి విశ్వనాథానికి స్నేహం బలపడింది. ఇవ్వాళ రామారావు ఆడబోయాడు విశ్వనాథం తీసిన అంకెలు 'వద్దండి నేచెప్తా రెండు రోజులు పోనివ్వండి' అన్నాడు విశ్వనాథం. అలాగే రెండు రోజులకు రెండేళ్ళ మీద రూపాయి అతని చేత కట్టించాడు. మర్నాడు రు 80 ముక్కు మీద గుద్ది మరీ పుచ్చుకున్నాడు. అతనిలో అనేక ఆశలు లేగినయి. ఇదేమి చదువు! ఆప్టర్ ఆల్ ఎంతచదివితే ఏముంది! ప్రపంచం అంతా పైసామీదే ఆధారపడివుంది. డబ్బున్న వాడికి యీ లోకమే ఒక స్వర్గం డబ్బు సంపాదించాలి. గాలిమేడలు ఎవరెస్టుశిఖరందాటి ఆకాశానికి పెరిగిపోతున్నాయి. విశ్వనాథునికి ఓనమాలు రావు. అలాంటి వాడికి అంకెలు పిస్తే పరుగెత్తుకు వస్తున్నాయి. రామారావు చదువుతున్న వాడు, తనమాత్రం ఆ విద్య ఏమిటో ఎందుకు గ్రహించలేడు! ఎందుకు గ్రహించకూడదు! నేనే స్వతంత్రంగా ఎందుకు అంకెలు తీయకూడదు?' రామారావు అడక్కుండానే చూపించాడు విశ్వనాథం 77 కి, అంతకు ముందు రెండు సున్నలకి 'థీరీ' 'అరే!' ఇంత సింపిల్‌గా వుంటుందా థీరీ అంటే! నిజమే! యీ ప్రపంచంలో డబ్బు గడించే మెదడున్న అన్నీ సింపిల్‌గానే వుంటాయి మరి! అందుకే మరి కష్టపడేవాడికి కూడు లేకుండా పోతూంది. మరి తన బడిలో గానీ గాధరా ఎత్తించే ఆల్జీబ్రా, జామెట్రీ థీరమ్సు మతిచెరుపుకు బట్టీ పట్టినా నాలుగు డబ్బులు గడించుకోవడానికి బ్రతుకుతెరువేమీ కనపడటం లేదు!

రామారావు థీరీలు తియ్యడం, కర్లీవీ బొమ్మల అర్థాలను బట్టి అంకెలు తీయడం మొదలుపెట్టాడు. మొదట్లో ఒక అంకె పోయినా ఒక అంకె అయినా కనిపించేది మర్నాటికి. చేతికి ఎనభై రూపాయలు ఒక్కసారి తన పైనాయంటే అతని పని ఫూలరంగడైంది.

రామారావు స్కూలు మొదటి తరము జీతం, లాజ్జి అద్దె, భోజనానికి వాళ్ళ తండ్రిగారు చెల్లించి పోయ్యారు. దానితో తేలికగా నెలలు గడిచిపోతుంది. ఒక్కడే కొడుకు అవడంచేత ఆ తండ్రి పంచప్రాణాలు ఆ కొడుకుమీదే వుండేవి. తన వృద్ధాప్యంలో తనకన్ని విధాలా ఉపయోగపడతాడనే గంపెడాశతో కలలుకంటున్నాడు. ఆ ముసలి తండ్రి. రామారావుకి వాళ్ళ పూరిలో ఉండటానికి ఒక పూరిల్లు వుంది. అతని తండ్రికి వ్యవసాయం తప్ప మరేమీ తెలియదు. వాళ్ళపొలం సరి లేకో లేక నీరు ఎక్కువై పోయో ఎప్పుడూ సరిగాపండనే పండదు. దానిమీదవచ్చే ఆ కాస్త పన్నులకే, ఏమైనా మిగిలితే ఇంటి ఖర్చులకీ సరిపోయేది. అందు చేత రామారావు చదువు నిమిత్తం ఇప్పటికి నాలుగు ఎకరాలు అమ్మగా ఇక మిగిలింది రెండు ఎకరాలు. ఆ నాలుగో ఉండా రెండు నెలలు గడిచిపోయాయి. విశ్వనాథం గురువు పుణ్యమా అంటూ రామారావు ఒక థీరిస్టు అయ్యాడు. విశ్వనాథం ఖాతాదారులందరూ 'ఏమండోయ్ రామారావుగారూ! ఇవ్వాళ ఏమిటండీ మీరు?' అని ఎక్కడ కనిపిస్తే అక్కడ నిలబెట్టి మరీ అడుగుతున్నారు. కాని రామారావుకి ఎందులో డబ్బు వస్తుందేది పోతుందేది. రాత్రింబగళ్లు అతని ధ్యాస ఎప్పుడూ థీరీమీదే వుండేది! కాలేజీ చదువు మీద అసక్తి డబుల్ జీరోగా పెరిగింది!

మెయిలు పైకే పేపరుకోసరం కళ్లు ఎదురుచూసేవి. గుడికి వేకపోతు వెళ్ళినట్టు స్కూలుకి వెళ్ళేవాడు. అర్ధ సంవత్సరం పరీక్షలైపోయ్యాయి. అతనికి శలవుల్లోనహితం వాళ్ళగ్రామం వెళ్ళడానికి మనస్సు పుట్టేదికాదు. అథవా వెళ్ళినా ఆదివారం ఉదయమే వెళ్ళడం మళ్ళీ సోమవారం ఉదయానికల్లా తయ్యారు. ఆదివారం ఆటవిడుపు అంటే శలవు బ్రాకెట్ ఆటకి. అమెరికాలో ప్రత్తిమార్కెట్‌కు ఆవేళ శలవు కనుక ఓపెనింగ్, క్లోజింగ్ రాదు.

రూమ్‌మేట్ రంగారావు రామారావు వ్యవహారమంతా ఎప్పటి కప్పుడు కనిపెడుతూ వుండేవాడు. మంద స్మితం చేసేవాడు. కాని రామారావు ఎప్పుడైనా బ్రాకెట్టు గెలువగా వచ్చిన సొమ్ము లెక్కపెట్టేటప్పుడు రంగారావు మిత్రపడేవాడు. 'బ్రదరూ! నన్నొక్క రూపాయి పారేయ్యమంటే పారేయ్యనా! నీ పేరు చెప్పుకుందును కదా!" అని రంగారావు గంగాంగ్రానికి దిగేవాడు. 'అదెంత కోతలుచుకొంటే! అపలే యీ తనవులు అశాశ్వతాలు. అందులోను మనం నేర్చుకోవలసింది అనంతం. మనకున్న కాలం అతి అల్పం. కనుక విద్యయే నా సిరస్థాయిగా కలిగ్గాలంటే, ఒకరు యీ ప్రపంచాన్ని వదిలిపోయేలోపుగా ఆ విద్య మరొకరికి చెప్పచెప్పాలి ఆ విద్యలోపాటు అతని పేరుకూడా కొంత కాలం నిలిచిపోతుంది. ఇప్పుడు నాకో శిష్యుడు ఎలాగూ అవసరం అనుకుంటున్నాను. ఆ భక్తినువ్వే పూర్తిచెయ్యి" అని తన చేతిలో డబ్బులేని పైమెయిలో రామారావు, రంగారావును థీరీమీద పాప్‌స్టడీ మీద నాలుగు లెక్చర్లుదంచి ప్రాక్టికల్‌గా గ్రంథంలోకి దింపుతూ ఇద్దరి ఆటకి అతినివేశపెట్టుబడి పెట్టించాడు కొత్తగా రంగంలో దిగినవాడికి అతి సునాయాసంగా వచ్చేస్తుంది. ఆడిన బ్రాకెట్టు ధరోలుమని గుద్దింది. ఆటచోరకలో రామారావుని రంగారావు మించాడు. రామారావు ఏకారణంచేతనైనా ఎప్పుడైనా ఆట మానివెయ్యవచ్చేమో కాని రంగారావు మానడంమాత్రం అసంభవంఅనిపిస్తోంది. కాని మళ్లీ అంటులో కాంపిటేసును. రామారావు 'ఎద్దు' అంటే రంగారావు తెద్దుఅనేవాడు. పట్టుదలపెరిగిపోయేది. ఇద్దరు గురప్పందేలను విసిరినట్టు విసిరే వారు డబ్బుని. కాని అతని అంకెలూ కనిపించేవి కావు, ఇతని అంకెలూ కనిపించేవికావు మర్నాడు ఉదయానికి. ఇద్దరి పని మప్పైపోతోంది.

(మిగతా 4వ పేజీలో)

మానవతా!

శ్రీ రావెళ్ల వెంకట్రామారావు

పుంతల్లో విషనాగులు
పూత్కారం చేస్తున్నవి!
బాటల్లో పెనుబాములు
కాటేయగ పొంచున్నవి!
అడుగిడితే యుద్ధపులి
ఆహుతిగోన చూస్తున్నది!
కనబడితే రాకాసులు
కబళించగ కాపుండిరి!
ఎటుజూచిన బ్రహ్మజెముడు
ఏకంగా అల్లుకుంది!
కన్ను బొడువ కానరాని
గాఢాంధం క్రమ్ముకుంది!
గండాలను చీల్చుకొంటు
కదలిరమ్ము మానవతా!

లేకున్నా యీ లోకం
శోకాలకు నిలయమగును
ప్రాణికోటి సర్వస్వం
ప్రళయ సమర సమిధలగును
అవతరించు మవతరించు
అవనిలోన మానవతా!
దానవతా దహనక్రియలు
ధారుణి జరిపించవలెను
మానవ హృన్మందిరాల
మమతలు పూయించవలెను
జగతీ వలయపు జనులకు
శాంతి ప్రసాదించవలెను
అవతరించు మవతరించు
అవనిలోన మానవతా!

ఎఫ్రెస్‌బర్గ్ సాహిత్య వ్యాసాలు:

కావ్యపఠనం ఒక సృజనాత్మక క్రియ

చదవడం ఒక సృజనాత్మక క్రియ. ఒక నవలను చదివినప్పుడు పాఠకుడు రచయిత కృషికి తోడుగా మరి కొంత పనిచేస్తాడు. కథలోని లోపాలను తన ఊహలతో నింపుతాడు. తన కున్న అనుభవం పురస్కరించుకొని సహజంగా పాఠకుడు ఈపని చేస్తాడు. ఒక నవలలోని పాత్రలను విభిన్న పాఠకులు విభిన్న విధాలుగా అవలోకించుతారు. పాఠకుని ఊహ (కల్పన) ననుసరించి ఆ పాత్రలను ఉన్నతంగానో, నీచంగానో, సజీవంగానో, నిర్జీవంగానో మార్చుతారు. పాఠకుల సమావేశంలో తరచుగా నా నవలలను చర్చించినప్పుడు నేను హాజరయేవాణ్ణి. నా నవలలోని సాహిత్య లోపాలను వారు ఎత్తి చూపినపుడు ఆశ్చర్యపోయేవాణ్ణి. అంతేగాదు. మానవ స్వభావంలో ఎన్ని తేడాలుండేవో చూచి ఆశ్చర్యపడేవాణ్ణి. పాఠకుడు ఒక్కొక్క పాత్రను తన స్వభావానికి గాఢంగా హత్తుకొంటాడు; మరో పాత్రను నిర్లక్ష్యంగా చూస్తాడు.

ఇలాంటిది రచయితలకు కూడా సంభవించుతుంది. వారు ఒకవిషయాన్ని గమనించుతారు. మరో దాన్ని నిర్లక్ష్యం చేస్తారు పరికించరు. బద్ధకస్తులవడం వల్లనో, మతిమరుపు వల్లనో ఈ పని చేయకుంటారు వారు. వారి జీవితంలోనే, వారి స్వభావం లోనే గల ప్రత్యేక లక్షణాలివి.

ప్రతి రచయితా కొందరి హృదయాల లోకి చొచ్చుకు వెళ్ళగలడు. కాని మరి కొందరిని అర్థం చేసుకోలేడు. అర్థం చేసుకొన్నా చాలా తక్కువగానే అర్థం చేసుకోగలడు.

ప్రతిరచయితకు హృదయ కవాటాలను తెరవడానికి బీగాలుంటాయి. కాని కొందరికి ఇతరులకన్నా ఎక్కువ హృదయ కవాటాలు తెరచగల బీగాలున్నాయి. కాని అందరి హృదయాల కవాటాలను తెరచగల బీగాలు ఏ రచయిత వద్దా లేవు.

రచయిత ఒకే రకమైన పాత్రలను సృష్టించడం మనం ఎరిగిన విషయమే. ఉదాహరణకు పూర్వసాహిత్యాన్ని తీసుకోండి. "తుర్గినెవ్ కన్యలు", "చెకోవ్ పాత్రలు", ఇలాంటి నిర్వచనాలు మనం చూస్తూనేవుంటాం. ఈ నమూనాలు ఆ దశకుమాత్రమే సంబంధించినవికావు; రచయితల ప్రత్యేక స్వభావాలు వారు ఎన్నుకొన్న ఈ నమూనాలలో వున్నాయి. తుర్గినెవ్ కాలంలో శక్తివంతమైన అధికార కాముక స్త్రీలు లేరా? స్వార్థం భోగలాలసతలు లేవా? సుఖప్రదమైన ప్రేమఘటనలు లేవా? అయితే తుర్గినెవ్ శక్తివంతమైన అధికార కాముక స్త్రీలను చిత్రించలేదు; దూరాన్నుండి సుఖప్రదమైన ప్రేమను చూపించాడు. కాని ప్రత్యేక శక్తితో ప్రత్యేక గాఢావలోకనతో (Penetration) "తుర్గినెవ్ కన్య" లనబడే కథానాయికలను ఆయన చిత్రించాడు.

గోథే, షెల్లింగ్‌ల పట్ల ఆయన ప్రేమ, సాహిత్య లేక తాత్విక ఉత్సాహం వల్లనే ఇదంతా అని చెప్పడానికి వీలులేదు.

శిథిలమయిపోతున్న పెద్ద మనుష్యుల (Gentery) సమాజం యొక్క చిత్రాన్ని ఈయడానికి, కొరగాని (Superflues) ప్రజల చిత్రం ఈయడానికి, తుర్గినెవ్ కు పరిశుద్ధ కన్యల, పతనోన్ముఖులయిన కన్యల రూపాలు అవసరమే. అయితే తుర్గినెవ్ తాత్విక అనుభవాలను (Spirtual experiences) గురించి మనం ఆశ్చర్యపడకుండా వుండలేము. వాస్తవిక జీవితంలో ఆయన తన పాత్రలను కలుసుకోలేదు. కాని ఆయన స్వతంత్రపాత్రా, జీవితమూ, "తుర్గినెవ కన్యల"లక్షణాన్ని స్వభావాన్ని తరచుగా మనకు జ్ఞాపకం చేస్తుంటాయి.

చెకోవ్ కాలంలో రష్యాలో దిట్టమైన విప్లవకారులున్నారు. వారు మేధావంతులేగాక ఉక్కులాంటి మనోధార్యం (will power) కలవారు. అయినా చెకోవ్ భగ్నజీవులను, అల్లిబిల్లి కలలుగనే వారిని, జీవితంయొక్క మొరటుతనానికి నైచ్యానికి గురియై అణగిపోయిన, చైతన్యవంతులయిన స్త్రీ పురుషులను గురించే వ్రాశాడు.

చెకోవ్ ఉత్తరాలను చూచినా, అతని సమకాలికుల స్మృతిగాథలు చూసినా, ఒక విషయం బోధపడుతుంది. చెకోవ్ అతిసున్నితమనిషి. విచారగ్రస్తుడు. పెద్దపెద్ద గొంతులను సహించలేనివాడు. డ్రమటిక్ పరిస్థితులకు దూరంగా వుండేవాడు. తనచుట్టూ ఉన్న ప్రజల బలహీనతలను విఫలతలను క్షమించేవాడు. సాహిత్యంలోకూడా అలాంటి వ్యక్తిగానే చెకోవ్ నిలబడిపోయాడు. తన పాత్రలను ఎన్నుకోవడంలోను, తన పాత్రల చిత్రణలోను చెకోవ్‌ను నడిపించినది పైన చెప్పిన ఆ గుణాలే.

యువకుడుగా వున్నపుడు వ్రాసిన "బీదజనం" (Poor Folks) మొదలు కొని "కారమజోవ్ సోదరులు" అనే పుస్తకం వరకూ, దోస్తవిస్కీ, స్త్రీఅంతరంగిక ప్రపంచాన్ని గురించి గాఢమైన చిత్రీకరణను ఎన్నడూ చేయనేలేదు. అతని గ్రంథాలలోని స్త్రీలు మృత్యువును వచి మాస్తారు. అతని కథానాయకుల భవిష్యత్తును మార్చడానికి మాత్రమే ఆ స్త్రీలు వస్తూవుంటారు. అతని నవలలో పరస్పర ప్రేమగాని, నైతిక ఆధ్యాత్మిక సన్నిహితత్వంగాని వుండదు. అతని ఉద్యోగాలు, ఒంటరితనం, కష్టాలతో కూడిన అతని యావజ్జీవితమూ, స్వభావాలతో ఇది సంబంధించి వుంది.

ఏ కారణం చేతనైనాగానీండి, రచయిత తనకు తెలియని ప్రజలను గాని, తను అర్థంచేసుకోలేని ప్రజలనుగాని చిత్రించితే, తప్పకుండా ఆ రచన విఫలమై తీరుతుంది.

బూర్జువా వ్యక్తిత్వవాద ప్రచారకులు చెప్పే రీతిగా సోషలిస్టు సమాజం వ్యక్తిత్వాన్ని నాశనం చేయదు. పైగా వికసింపచేయడానికి ఉపయోగపడుతుంది.

"ప్రముఖులు చోరులు" వికసించే అమెరికాలో, పెట్టుబడిదారీ ఆర్థికవిధానాన్ని ఒక మతంగా తయారు చేసిన ఆ దేశంలో ఆధ్యాత్మిక వాదాన్ని ఒకే మూసలో పోయడం రోజు రోజుకూ ఎక్కువతోంది. సోవియట్ యూనియన్‌లో అలాగాదు. ఒకే ఆదర్శంతో ఐక్యమైన సోవియట్ స్త్రీ పురుషులు, ఒకరిని పోలి మరొకరు ఉండవలసిన అవసరంలేదు. ప్రతివారూ తన ప్రత్యేకతను (Particular make up) కలిగి వుంటారు. ప్రతివానినీ ప్రతివారినీ వర్ణించవలసిందని రచయితను ఎవరైనా అడగవచ్చునా? మేం ఎందుకు అలా అడగాలి? మాకు అనేకమంది రచయితలున్నారు. ఒకరు వర్ణించలేనిదానిని మరొకరు వర్ణించగలరు. "చూడండి! అతను ఫలాని విషయాన్ని వర్ణించలేడు" అని విమర్శకులు అనకుండా వుండేందుకు కొందరు రచయితలు నిర్లక్ష్యంగా నిరుత్సాహపూరితంగా కొన్ని పేజీలను నింపుతారు. అంతకన్నా విషాదకరమైన విషయం మరొకటిలేదు.

ఒక ప్రముఖ రచయితను "మీ రచనలలోని కథానాయకుని అసలు పేరేమిటి? ఎవరినో మనస్సులో పెట్టుకొని మారుపేరుతో మీరు వ్రాస్తున్నారు కదా. అందుచే అసలు వ్యక్తి ఎవరు?" అని రచయితను ఒక్కొక్కప్పుడు అడుగుతూ వుంటారు. నిజంగా ఉన్న వ్యక్తులనే, తానెరిగిన ప్రజలనే రచయితలు వర్ణించుతారని కొంతమంది పాఠకులు తలుస్తారు. వాస్తవంగా ఉన్న ప్రజలనే రచయిత తన నవలలో అదుగా చిత్రించుతాడని నేననుకోను. ఒకవేళ చిత్రించినా ఆ వ్యక్తులు మారిపోతారు.

అలెక్సీటాల్‌స్టాయ్ "పీటర్ ది గ్రేట్" అనే నవలను వ్రాసే చాలాకాలానికి ముందే "పీటర్ దినచర్య" అనే కథ వ్రాశాడు. రచయిత మారాడు. కాబట్టి అతని కథానాయకునిలో కూడా మార్పులు వచ్చాయి. "యంగ్ గార్డ్" (దళం) అనే నవల వాస్తవిక గాథపై ఆధారపడింది. కాని రచయిత ఈకథలో చాలా మార్పులు తెచ్చాడు.

కళాకారుడు ప్రకృతిని బానిసలాగా కాపీ చేయడు. ప్రకృతిని మార్చి, నూతన రూపాలను సృష్టిస్తాడు. అవి వాస్తవికంగా తయారవుతాయి. ఉదాహరణకు ప్రేమ దంపతులిద్దరుమాట్లాడుకునే సంభాషణలను ఎవరైనా సంక్షిప్త లేఖిని ద్వారా యథాతథంగా వ్రాస్తారనుకోండి. ఒక మహారచయిత అదే సంభాషణను వ్రాశాడనుకోండి. వాస్తవానికి అంటిపెట్టుకునే ఆయన పైసంభాషణను చిత్రిస్తాడు. కొన్ని విషయాలను వదులుకొంటాడు. కొన్నిటిని అటూఇటూ మారుస్తాడు. ఇంతేగాక ప్రేమికులు మనస్సులో అనుకొన్న విషయాలను, వారు బయటికిచెప్పలేకపోయిన వాటిని కూడా చేరుస్తాడు. అపుడు ఆ రచయిత వ్రాసిన సంభాషణలతో పైసంభాషణలను పోల్చితే అవి చాలా కృత్రిమంగాను, ప్రాముఖ్యత లేకుండాను వుంటాయి.

రంగుల ఫొటోగ్రాఫీ (ఫొటోగ్రాఫీలాగా కన్పడే చిత్రంవలెనే)లో అసలు వ్యక్తి చిత్రం క్రమంగా ప్రతిబింబించుతుంది. ఎందుకన్నంటేఅతని భావ్యాకూపాలను లేక అనిశ్చిత భావ ప్రకటనను మాత్రమే వెలిబుచ్చ గలుగుతుంది. నిజమైన కళాకారుడు ఆ వ్యక్తియొక్క అసలు వ్యక్తిత్వాన్ని (పర్సనాలిటీ) బయటపెట్టే సంకలనం (సింథసిస్) తయారుచేస్తాడు.

పాత్రలను సృష్టించడంలో రచయిత పాళ్లను మార్చుతాడు, చిత్రలక్ష్యాన్ని (Perspectibe) మారుస్తాడు.

(సశేషం)

ప్రభుత్వమూ పారిశ్రామిక వేత్తలూ కృషి చేసినట్లయితే ఇప్పుడు దిగుమతి అవుతున్న సరుకులో ఏటా 300 కోట్ల విలువైన సరుకును ఇక్కడే ఉత్పత్తి చేయవచ్చునని బిర్లాగారంటున్నారు.